



నాగోబా జాతరకు వేళాయె..

నాగోబా ఆలయానికి వస్తున్న మెస్రం వంశీయులు (ఫైల్)



కోనేరు నుంచి నీటి కుండలతో ఆలయానికి వస్తున్న మెస్రం వంశీయులు, మహిళలు

- నేడు నాగోబా మహాపూజ
- పవిత్ర గంగాజలంతో రాత్రి నాగదేవతకు అభిషేకం
- ముస్తాబైన కేస్లాపూర్ ఆలయం
- 12న ప్రజా దర్బార్
- ఆదివాసీల సంస్కృతికి అద్దం పట్టేలా వేడుక

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 8: ఆదివాసీల ఆరాధ్యదైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరకు అంతా సిద్ధమైంది. పుష్యమాస అమావాస్యను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి 12గంటలకు మహాపూజల నిర్వహణతో జాతర ప్రారంభం కానుంది. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే నాగోబా మహాపూజలు ఘనంగా నిర్వహించడానికి మెస్రం వంశీయులు సిద్ధమయ్యారు. శుక్రవారం ప్రారంభమయ్యే జాతర అధికారికంగా 15వరకు కొనసాగుతుంది. మహాపూజలో భాగంగా పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించి, ఏడు రకాల నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీ. గంగాజలం కోసం 80 కిలో మీటర్ల దూరంలో జన్నారం మండలంలో ఉన్న గోదావరి నదిలోని హస్తిన మడుగు నుంచి జలం తీసుకుని కాలినడకన ఈనెల 6న కేస్లాపూర్ మర్రిచెట్టు వద్దకు చేరుకున్నారు. గురువారం అక్కడ వివిధ రకాల పూజలు నిర్వహిస్తుండగా ఆయా ప్రాంతాల్లోని మెస్రం వంశీయులు అక్కడికి చేరుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి కూడా ఆదివాసీలు, గిరిజనులు జాతరకు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. శుక్రవారం ఉదయం మెస్రంవంశీయులు సంప్రదాయ వాయిద్యాలైన డోలు, పేప్రే, కాళికోమ్ వాయిస్తూ నాగోబా ఆలయానికి చేరుకుంటారు. వివిధ పూజల అనంతరం గోదావరి నది నుంచి తీసుకొచ్చిన జలంతో ఆలయాన్ని శుద్ధిచేసి, నాగోబాకు జలాభిషేకం చేసి మహా పూజలు నిర్వహిస్తారు. పూజల సమయంలో మెస్రం వంశీయులను తప్ప ఇతరులెవరినీ ఆలయంలోకి అనుమతించరు. పూజల తర్వాత అతిథులైన జిల్లాస్థాయి అధికారులు, ఇతర ప్రముఖులు ఆలయంలోకి ప్రవేశించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి మెస్రం వంశంలో ఇప్పటి వరకు నాగోబా సన్నిధికి రాని మెస్రం కోడళ్లను వారి కుటుంబీకులు నాగోబా దర్శనం చేయించి, వంశ పెద్దలను పరిచయం చేయించి వారి ఆశీస్సులు పొందుతారు. దీనిని బేటింగ్ అంటారు. దీంతో నాగోబా జాతర ప్రారంభమైనట్లు మెస్రంవంశ పెద్దలు ప్రకటిస్తారు. ఈనెల 11న పెర్సపేన్ పూజలు పురుషులు మాత్రమే నిర్వహిస్తారు. భాన్ దేవతాకు పూజలు చేస్తారు. ఇందులో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొంటారు. 12న మంత్రులు, జిల్లా అధికారుల సమక్షంలో దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలను తెలుసుకుంటారు. 13న భేతల్ పూజలు, మండ గాజిలింగ్ పూజలు చేయడంతో అధికారికంగా జాతర ముగుస్తుంది. కానీ తర్వాత కూడా మరో మూడు రోజులవరకు జాతర రద్దీగా సాగుతుంది. నాగోబా జాతరకు ప్రభుత్వం రూ.25లక్షల నిధులను విడుదల చేయగా అధికారులు శరవేగంగా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు.

ఇదీ నాగోబా ఆలయ చరిత్ర

కేస్లాపూర్ గ్రామ గిరిజనుడు పడియేరు శేషసాయి నాగదేవతను దర్శించుకునేందుకు నాగ లోకానికి వెళ్తాడు. అక్కడనాగరాజు లేకపోవడంతో నిరుత్సాహంతో శేషతల్పం తాకి కేస్లాపూర్‌కు వెనుదిరుగుతాడు. శేషతల్పాన్ని మానవుడు తాకిన విషయం తెలుసుకుని నాగేంద్రుడు ఆగ్రహిస్తాడు. శేషసాయిని అంతమొందించేందుకు భూలోకానికి వస్తాడు. విషయం తెలుసుకున్న శేషసాయి ఏడు కడవల ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె, బెల్లం, పెసరపప్పు తదితర 7రకాల నైవేద్యం సమర్పిస్తాడు. గోదావరి హస్తలమడుగు నీటిని 125 గ్రామాల మీదుగా తీసుకొచ్చి నాగరాజును అభిషేకిస్తాడు. కేస్లాపూర్ వద్ద ఉన్న పుట్టలోకి నాగరాజు వెళ్లి అక్కడే తన నివాసంగా మార్చుకుంటాడు. అప్పటినుంచి పుష్య మాసం అమావాస్య రోజున అర్ధరాత్రి మెస్రం వంశీయులు నాగోబాకు పూజలు చేస్తున్నారు.

సంస్కృతి మరువని ఆదివాసి గిరిజనం

కాలం మారుతున్నా మెస్రం వంశీయులు తమ సంస్కృతిని వీడలేదు. ఒక ప్రణాళికాబద్ధంగా ఈ జాతరను నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. జాతర ప్రారంభానికి ముందు గోండు తెగకు చెందిన మెస్రం వంశీయులంతా కేస్లాపూర్‌లోని పటేల్ నివాసం వద్ద సమావేశం అవుతారు. అన్ని అంశాలు చర్చించాక జాతరపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఎడ్లబండి (చకడ)లో కటోడా (పూజారి), ప్రధాన్ (పూజలకు సలహాదారుడు)లు కలిసి మహాపూజలకు అవసరమైన కుండల తయారీకి కుమ్మరులకు ఆదేశం ఇస్తారు. అనంతరం 7 రోజులపాటు కటోడా, ప్రధాన్‌లు కలిసి ఎడ్లబండ్లపై మెస్రం వంశీయులున్న 7గ్రామాలను సందర్శిస్తారు. జాతర నిర్వహణపై కబూర్ (ప్రచారం) అందిస్తారు.

జాతరకు ఎలా వెళ్లాలంటే..

ఆదిలాబాద్ నుంచి (32 కిలో.మీ.) ప్రత్యేక బస్సులు నడుస్తాయి. హైదరాబాద్ నుంచి వచ్చే వాళ్లకి 44వ జాతీయ రహదారిపై గుడిహత్నూర్ మండల కేంద్రం నుంచి ఇంద్రవెల్లి కంటే 5 కిలో మీటర్ల దూరం ముందు ముత్నూర్ నుంచి కేస్లాపూర్‌కు రోడ్డు సౌకర్యం ఉంది. ఈ రోడ్డు మీదుగా వెళ్లొచ్చు.

నాగోబా దర్బార్‌కు ప్రత్యేకత

యేటా నిర్వహించే దర్బార్‌కు ప్రత్యేక స్థానం ఉంది. 77 ఏళ్ల క్రితం మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాల్లేవు. గిరిజనుల వద్దకు అధికారులెవరూ వెళ్లేవారు కాదు. అప్పుడే భూమికోసం, విముక్తి కోసం జల్ జంగల్‌తోపాటు హక్కుల సాధన కోసం నైజాం ప్రభుత్వంతో కుమ్రంభీం పోరాటంచేశారు. ఆయనపోరాటాల ఫలితమే గిరిజనులకు హక్కులు దక్కాయి. అప్పుడు గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు మానవ పరిణామ శాస్త్రవేత్త హైమన్ డార్ఫ్ జిల్లాకు వచ్చారు. కేస్లాపూర్‌లో గిరిజనులంతా ఏకమై జాతరనిర్వహించే విషయాన్ని తెలుసుకున్న ఆయన దీన్ని వేదికగా ఎంచుకున్నారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు దర్బార్ ఏర్పాటు చేసి కూలంకుశంగా చర్చించారు. హైమన్ డార్ఫ్ 1946లో మొదటి దర్బార్‌ను నాగోబా జాతరలో నిర్వహించారు. అప్పటినుంచి ప్రతీయేటా ప్రజాదర్బార్‌ను గిరిజనులు నిర్వహిస్తున్నారు. ఈ దర్బార్‌ను ఐటీడీఏ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.

ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం నాగోబా జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశాల మేరకు ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఖుష్బూ గుప్త జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈమేరకు పంచాయతీశాఖ, ఐటీడీఏ, జీసీసీ, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారుల జాతరలో ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రజలకు కావాల్సిన తాగునీరుతోపాటు మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాటుచేశారు. ఆర్టీసీ అధికారులు సైతం శుక్రవారం నుంచి జాతరకు బస్సులను నడపాలని నిశ్చయించారు.

600 మందితో పోలీసు నిఘా

తెలంగాణలోనే రెండోఅతిపెద్ద ఆదివాసి గిరిజన నాగోబా జాతరకు 600మంది పోలీసులతో నిఘా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేశారు. జతరలో ఇద్దరు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, 30మంది ఎస్సైలు పర్యవేక్షణ చేయనుండగా 82 మంది ఏఎస్సైలు, 179 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 230 మంది కానిస్టేబుళ్లు వంద మంది ప్రత్యేక పోలీసులు, 100మంది హోంగార్డులు విధులు నిర్వహించనున్నట్లు ఉట్నూర్ సీఐ రామకృష్ణ తెలిపారు.



పూజ కోసం నూనె తీస్తున్న గిరిజనులు



ప్రచార రథాన్ని సాగనంపుతున్న దృశ్యం (ఫైల్)



కోనేరు వద్ద నీటి కోసం కొత్త కోడళ్లు

గోదావరి జల యాత్ర

నాగోబాను అభిషేకించేందుకు గోదావరి నది నుంచి జలాలను తీసుకొస్తారు. అందుకోసం సుమారు 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న గోదావరి నదికి కాలినడకన వెళతారు. ఈ మార్గాన్ని రూపొందించేందుకు మరోమారు సమావేశమవుతారు. ఎప్పుడూ ఒకే దారిలో కాకుండా, ఏటా ఒక్కో ప్రాంతం నుంచి ఈ గంగా జల యాత్ర సాగుతుంది. జన్నారం మండలంలోని హస్తినమడుగు వద్ద ఉన్న గోదావరి నదికి చేరుకుంటారు. గంగా పూజ చేసి జలాన్ని తీసుకుని వచ్చేందుకు వారంతా నాగోబా ఆలయానికి కాలినడకన బయలుదేరుతారు.

ఇంద్రాయి దేవతకి పూజలు

తిరుగు ప్రయాణంలో ఆచారం ప్రకారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నెలకొని ఉన్న ఇంద్రాయి దేవతకి పూజలు నిర్వహిస్తారు. అదే రోజు కేస్లాపూర్ గ్రామ సమీపంలో ఉన్న మర్రి చెట్టు (వడమర్ర)కు చేరుకుంటారు. మరుసటి రోజు రాత్రి చనిపోయిన మెస్రం వంశీయులు పేరుతో తూం పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ మూడు రోజుల పాటు వివిధ రకాల పూజలు జరుపుతారు. అనంతరం ఆదివాసీ సంప్రదాయ వాయిద్యాలు, డోల్, పేప్రే, కాలికోంల చప్పుళ్ళ నడుమ గంగా జలంతో ఆలయానికి చేరుకుంటారు.

కొత్త కోడళ్ల పరిచయాలు

మెస్రం వంశీయుల ఆడపడుచులు, అల్లుళ్లు ముందుండి ఈ ప్రత్యేక పూజలన్నీ చేయిస్తారు. మహా పూజ రాత్రి 10 గంటల నుంచి 11 గంటల వరకు కొనసాగుతుంది. ఆ తరువాత అర్ధరాత్రి ఒంటి గంట నుంచి అర్ధరాత్రి మూడు గంటల వరకు మెస్రం వంశీయుల కుటుంబాల్లో కొత్తగా పెళ్లి చేసుకున్న కోడళ్లను మెస్రం వంశీయుల పెద్దలకు పరిచయం (బెట్టింగ్) చేయించి నాగోబాను చూపుతారు. వారి సంప్రదాయం ప్రకారం ఈ బెట్టింగ్ జరిగాకే ఆ మహిళలు నాగోబాకు పూజలు చేయడానికి అర్హులవుతారు.

బేతాల్ నృత్యాలు

దర్బార్ అనంతరం ఆదివాసీల బేతాల్ పూజ ఉంటుంది. మెస్రం వంశీయులు కుల పెద్దలు బేతాల్ నృత్యాలు చేస్తారు. కర్ర సామును పోలిన ఈ నృత్యాలు అందరినీ అలరిస్తాయి. అనంతరం మండగాజిలింగ్ పూజలతో నాగోబా జాతర ముగింపు జరుగుతుంది. ఈ మండగాజిలింగ్‌లో జాతరకు వచ్చిన కానుకలు, నైవేద్యాలను కితల వారీగా పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా జాతరలో ప్రత్యేక నృత్యాలతో జాతర ముగుస్తుంది.

ఇరవై రెండు పొయ్యిలు

మహా పూజలు, బెట్టింగ్‌ల మరుసటిరోజు ఈనెల 11న ఆలయం వెనుక ఉన్న పేర్సపెన్ (పెద్ద దేవత)కు పూజలు చేస్తారు. ఈ పూజలను కేవలం పురుషులు మాత్రమే నిర్వహిస్తారు. పూజలు జరుగుతున్న సమయంలో ప్రధాన్‌లు సాంప్రదాయ వాయిద్యాలను వాయిస్తుంటారు. తర్వాత మట్టితో భాన్ దేవత విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక పూజలు చేస్తారు. గోవాడ్ (ప్రత్యేక కట్టడం) వద్ద మెస్రం వంశీయుల్లో ఉన్న 22 కితల (మెస్రం వంశంలోనే వివిధ వర్గాలు) వారీగా సంప్రదాయ పూజలు చేస్తారు. కుండల్లో వంటకాలను తయారు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. గోవాడ్‌లో కితల వారీగా 22 పొయ్యిలు ఏర్పాటు చేసుకుని సాంప్రదాయ వంటకాలను తయారు చేసి, కితల వారీగా వారంతా సహపంక్తి భోజనాలు చేస్తారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- మెస్రం తుకారం, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్



కేస్లాపూర్ నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, స్నానాల కోసం నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి. జాతరకు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. ఇందుకు ట్రాఫిక్ సమస్యలు ఎక్కడా తలెత్తకుండా చూడాలి. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, మహిళా పోలీసు సిబ్బంది ఎక్కువ విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఓటర్ల జాబితా సవరణ

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 8: సవరించిన ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి విడుదల బుధవారం చేశారు. విడుదల చేసిన తుది ఓటరు జాబితా జిల్లా ఎన్నికల అధికారి అండ్ కలెక్టర్ ఆదిలాబాద్ కార్యాలయంలో ఉంచారు. ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ కార్యాలయంలో, సంబంధిత అసిస్టెంట్ ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కార్యాలయంలో, సంబంధిత పోలింగ్‌కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారి వద్ద అందుబాటులో ఉంచారు.

అడవిపందుల దాడిలో శనగపంట ధ్వంసం

బోథ్, ఫిబ్రవరి8: మండలంలోని పార్డి(కె) గ్రామంలో గల మిశ్రం భూమన్న అనే రైతుకు చెందిన శనగ పంటపై అడవి పందుతు దాడి చేసి ధ్వంసం చేశాయి. సుమారు ఎకరం మేరకు పంటను నష్టం చేయడంతో రూ.50వేల మేరకు నష్టం సంభవించినట్లు రైతులు తెలిపాడు. బుధవారం రాత్రి అడవిపందుల మంద శనగ పంట చేనులో చొరబడి పంటను తినడంతోపాటు ధ్వంసం చేశాయని రైతు వాపోయారు. అటవీశాఖ అధికారులు అడవి పందుల నుంచి నష్టం సంభవించకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని కోరారు. అంతేగాక నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని కోరారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

ఇచ్చోడ, ఫిబ్రవరి8: మండలంలోని అడేగామ(బి) ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం గ్రామస్థుడైన కదం ఉత్తంరావ్ ప్లేట్లను పంపిణీ చేశారు. అనంతరం ఉత్తంరావ్‌కు పాఠశాల తరఫున శాలువాతో సత్కరించారు. గ్రామంలోని పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తమ గ్రామం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరుపరాణి, సంజీవ్ రాథోడ్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలి

- పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించవద్దు: కలెక్టర్ రాహుల్‌రాజ్



ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



బరంపూర్‌లో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

తలమడుగు, ఫిబ్రవరి8: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులపై నిర్లక్ష్యం చేయకుండా అర్హులకు లబ్ధి చేకూర్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ కోరారు. గురువారం మండలంలోని బరంపూర్ గ్రామంలో అధికార చేపడుతున్న గృహజ్యోతిదరఖాస్తుల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని వాటిలో కొన్ని తప్పులు దొర్లాయని వాటిని యాప్ ద్వారా దరఖాస్తు ఫారాలను తీసుకుని నేరుగా లబ్ధిదారుని ఇంటికివెళ్లి వివరాలను సేకరిస్తామన్నారు. ఈ వివరాల సేకరణలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అరులైన ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని సూచించారు. కొంతమంది లబ్ధిదారులు దరఖాస్తులను సంబంధించి గ్యాస్ ఏజెన్సీ నెంబరును సక్రమంగా వెయ్యలేదన్నారు. వాటిని పున:పరిశీలించి సర్వే నిర్వహించాలని కోరారు. అనంతరం దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించబమని చెప్పారు. ఇందులో ఎంపీడీవో రమాకాంత్, పంచాయతీ సెక్రటరీ రజనికాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయ కులు ముడుపు కేదరేశ్వర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించవద్దు

గ్రామాల్లో ప్రత్యేక అధికార పాలన నిర్వహిస్తున్నందున పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం లేకుండా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. సంపూర్ణ పారిశుధ్య నిర్మూలన కోసం ప్రభుత్వం ఈ నెల 7 నుంచి 15 వరకు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ప్రతీరోజు ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య నిర్మూలన పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో ప్లాస్టిక్ కవర్లను ఎవరు వాడవద్దని వాటిని అరికట్టేందుకు అవగాహణ సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా మురికి కాలువలో తీసిన చెత్తను రెండు రోజుల్లో బయట పారేయాలని కోరారు.

పంట నష్ట పరిహారం ఇప్పించాలని కలెక్టర్‌కు రైతుల వినతి

గత సంవత్సరం వేసవి కాలంలో కురిసిన అకాల వర్షంతో మనలో మండలంలో వందలాది ఎకరాల పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ఎకరానికి 10000 రూపాయలను నష్ట పరిహారంగా అందించినప్పటికి ఇప్పటి వరకు రైతులకు అందలేదని వెంటనే అధికారులు స్పందించి నష్ట పరిహారం అందించాలని బాధిత రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ ఉన్నత అధికారులు తీసుకెళ్లి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

పది ఫలితాల్లో జిల్లాను తొలిస్థానంలో నిలపాలి

- డీఈవో ప్రణీత

తాంసి, ఫిబ్రవరి 8: మార్చి నెలలో నిర్వహించే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్టంలోనే జిల్లాను మొదటి స్థానంలో వచ్చేలా విద్యార్థులు కష్టపడి చదవాలని డీఈవో ప్రణీత అన్నారు. గురువారం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎలా బోధిస్తున్నారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. ప్రతీ విద్యార్థి పది పాయింట్లు వచ్చేలా ఇప్పటినుంచే కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర: 150/- 100/-) 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర: 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్నన్‌ఘాట్ 2.30,9.30
శ్రీలక్ష్మి - కర్నన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45

GLOBAL CINEMAS LLP

VALENTINE TEDDY DAY

రేపే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 110/- 80/- 50/-
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
తార్నాక కాంప్లెక్స్ - ఇసిఐఎల్
(టికెట్ ధర : 110/- 80/- 50/-

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏసియన్ సత్యం - అమీర్‌పేట | మూవీటైమ్ - అమీర్‌పేట
ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | మాక్స్ స్క్వేర్ - సనత్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
జిఎస్ఎమ్ - మదీనగూడ | మంత్రామాల్ - అత్తాపూర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | సుధా - శాలిబండ
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
గలేరియా - పంజాగుట్ట | ఏషియన్ రాధిక - కాప్రా
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | జె.పి.సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి
అట్రియమ్ - గచ్చిబౌలి | లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఎస్ఏ నోమ - మల్లాపూర్ | ఏషియన్ సినీమాస్ - ఆర్.సి.పురం
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | షా షహెన్‌షా - చింతల్
మిరాజ్ సినిమాస్ - చందానగర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
లక్ష్మీనరసింహ - మియాపూర్ | వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమాక్స్ - మౌలాలి

GEETHA FILM DISTRIBUTERS



RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR·INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |
Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR | AAA CINEMAS AMEERPET
GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR | TIVOLI SECUNDERABAD
INDRA VENKATARAMANA COMPLEX - KACHIGUDA | AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI | METRO THEATRE BAHADURPURA | SAI RAJA MUSHEERABAD

అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యేలు

గురువారం నుంచి ప్రారంభమైన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.


ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి


బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

విద్యుత్‌షాక్‌తో యువకుడి మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు

● స్వాగత ఫ్లెక్సీ కడుతుండగా ఘటన

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 8 : నిర్మల్ పట్టణ సమీపంలోని కొండాపూర్ వద్ద ఓ స్వాగత ఫ్లెక్సీ బ్యానర్ కడుతూ విద్యుత్ షాక్‌కు గురై పెద్దకొండ పవన్(23) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కొండాపూర్‌లో కొత్తగా నిర్మించిన టెన్నిస్ కోర్టు వద్ద గురువారం రాత్రి 10 గంటలకు స్వాగత ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్నారు. ఫ్లెక్సీకి సంబంధించిన ఇనుప చువ్వ పక్కనే గల విద్యుత్ తీగకు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అయ్యింది. దీంతో ఫ్లెక్సీ కడుతున్న పవన్ అక్కడికక్కడే మరణించగా.. అక్కడే ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వీరిని వెంటనే నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతదేహం, పవన్ (ఫైల్) గాయపడ్డ యువకులు



BLOCKBUSTER
విజయవంతమైన 5వ వారం
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.50pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.30pm
శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం | మమత ఎ/సి - కరీంనగర్ | వి.శాంతి ఎ/సి - కామారెడ్డి

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరమణ/పద్మావతి ఎ/సి - కాచిగూడ 2.45,6.15	భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్నన్‌ఘాట్ 11.00,6.05	ముక్తాలక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,6.00
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ 70ఎంఎం - మూసాపేట్ 11.00,2.15,6.00,9.00	నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,6.30

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.30,7.25,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.55,4.30,7.40,10.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా 4.40,7.40,10.35	స్కై మాల్ - సనత్‌నగర్ 11.00,5.00,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.20,4.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40,10.40
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 11.00,1.45,7.45,10.45	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.40,10.30
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,8.15	మిరాజ్ సినిమాస్ - చందానగర్	లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్		లక్ష్మీనరసింహ - మియాపూర్	
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి			
అట్రియమ్ - గచ్చిబౌలి	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,1.25,7.40,10.25	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	11.30,2.50,6.30,9.40
ఎస్ఏ నోమ - మల్లాపూర్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.25,4.35,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.00,7.00,10.00	మూవీమాక్స్ - మౌలాలి 10.30,1.00,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,7.25,10.30	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.15,7.20,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.25,4.30,7.40,10.35
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.15,4.30,7.45,11.00	ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.40,7.35,10.50		
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.15,7.45,11.00			
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00			

వరంగల్ | కరీంనగర్ | ఖమ్మం | నిజామాబాద్ | మహబూబ్‌నగర్ | నల్గొండ | ఆదిలాబాద్ | మెదక్ | రంగారెడ్డి

భయం.. భయం


ఖానాపూర్‌లో యువతి బంధువుల ఆందోళన
అలేఖ్య మృతదేహం వద్ద కుటుంబీకుల రోదన

- ఖానాపూర్‌లో నడి రోడ్డుపై యువతి దారుణ హత్య
- ప్రేమను తిరస్కరించిందనే నెపంతో ప్రేమోన్మాది ఘాతుకం
- పక్కా పథకం ప్రకారం.. అలేఖ్యను వెంబడించి నరికి చంపిన ఉన్మాది
- అడ్డు పడిన ఇద్దరిపైనా దాడి.. తీవ్ర గాయాలు
- దారుణ ఘటనతో భయం గుప్పిట్లో ఖానాపూర్
- హంతకుడిని ఉరి తీయాలని కుటుంబ సభ్యుల ఆందోళన
- ఘటనపై ఆరా తీసిన మంత్రి సీతక్క
- నిందితుడిని త్వరలోనే అరెస్టు చేస్తాం : నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి


అలేఖ్య (ఫైల్)

ఖానాపూర్, ఫిబ్రవరి 8 : ఎక్కడో ఏదో జరిగితే ప్రసార మాధ్యమాల్లో చూసి అమ్మో అని భయపడే జనం.. తమ కళ్ల ఎదుటే నడి రోడ్డుపై యువతిని ఓ ఉన్మాది దారుణంగా హత్యచేస్తే చూసి గజగజ వణికిన ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో గురువారం చోటు చేసుకుంది. తెలిసీ తెలియని వయసులో ప్రేమ అని చెబితే నమ్మి మంచిగా మాట్లాడిన అమ్మాయి.. ఆ తర్వాత అతని వ్యవహార శైలి నచ్చక దూరం పెట్టడడమే ఆమె పాలిట శాపంగా మారింది. చివరకు నిండు నూరేళ్ల జీవితం బలికావాల్సి వచ్చింది. ఖానాపూర్‌లో నడి రోడ్డుపై జరిగిన యువతి అలేఖ్య దారుణ హత్యతో జిల్లావాసులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..

ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన షెట్పెల్లి గంగారాం కూతురు అలేఖ్య (22) ను అదే కాలనీకి జూకింది శ్రీకాంత్ అనే యువకుడు కొన్నేళ్ల క్రితం ప్రేమిస్తున్నానని వెంబడించాడు. తొలుత అతని మాటలు నమ్మిన అలేఖ్య అతనితో సఖ్యతగా ఉంది. ఆ తర్వాత శ్రీకాంత్ హద్దు మీరి ప్రవర్తిస్తున్నట్లు గమనించిన అలేఖ్య.. అతడిని అప్పటికప్పుడే దూరం పెట్టింది. అయినప్పటికీ తీరు మారని శ్రీకాంత్ ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని వెంబడించాడు. గత రెండు నెలల క్రితం ఈ విషయమై ఖానాపూర్ పోలీసు స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేయగా.. పోలీసులు కుల పెద్దల సమక్షంలో శ్రీకాంత్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కౌన్సిలింగ్‌తో ఇకపై అలేఖ్యను ఇబ్బంది పెట్టబోనని, ఆమె జోలికి వెళ్లనని శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులకు లిఖిత పూర్వకంగా తెలపడంతో అప్పట్లో ఆ వివాదం సద్దుమణిగింది. కాగా ఇటీవల అమ్మాయి అలేఖ్యకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని తెలిసి శ్రీకాంత్ తన కక్షను మరింత పెంచుకున్నాడు. ముందస్తుగా పక్కా పథకం ప్రకారం గురువారం ఈ దారుణానికి ఒడిగట్టాడు. మధ్యాహ్నం వేళ తన వదిన జయశీల, అల్లుడు రియాన్స్‌తో కలిసి టైలరింగ్ చేసేందుకు మార్కెట్‌కు వెళ్లి.. తిరిగి వస్తుండగా శివాజీ నగర్ ప్రాంతంలో పదునైన కత్తితో అలేఖ్యపై శ్రీకాంత్ ఒక్కసారిగా దాడి చేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలడంతో విచక్షణారహితంగా అలేఖ్యను నరికాడు. శ్రీకాంత్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించిన అలేఖ్య వదిన జయశీలను సైతం కత్తితో నరికాడు. వారితో పాటు ముక్కుపచ్చలారని మూడేళ్ల బాలుడు రియాన్స్‌ను సైతం కత్తితో నరకడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడున్నవారంతా వచ్చే సరికి అక్కడి నుండి శ్రీకాంత్ పారిపోయాడు. కాగా ఈ దాడిలో అలేఖ్య అక్కడికక్కడే మృతి చెందింది. గాయపడిన జయశీల, రియాన్స్‌లను నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. అలేఖ్య మృతదేహాన్ని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

● ఆసుపత్రి వద్ద ఆర్తనాదాలు

ఉదయం ఇంట్లోంచి ఎప్పటిలాగే నవ్వుతూ బయటకు వెళ్లి తమ కూతురు నడి రోడ్డుపై రక్తపు మడుగుల్లో విగతజీవిగా పడి ఉండడాన్ని అలేఖ్య తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. ఒక్కసారిగా ఆసుపత్రి వద్ద మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు మృతదేహాన్ని తీసుకువడంతో ఒక్క సారిగా అక్కడికి చేరుకున్న బంధువులంతా రోదించడంతో ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

● నిందితుడిని ఉరి తీయాలని ఆందోళన

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అలేఖ్యహత్య కేసులో నిందితుడిని ఉరి తీయాలని అలేఖ్య కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట గురువారం సాయంత్రం ఆందోళనకు దిగారు. జరిగిన దారుణం తెలిసి ఆసుపత్రి వద్దకు జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. రక్తపు గుడ్డలతో తడిసిన అలేఖ్య మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులతో పాటు స్థానికులంతా ఆగ్రహానికి గురయ్యారు. వెంటనే వారి కుటుంబ సభ్యులను అక్కడికి రప్పించాలని పట్టుబట్టి ఆసుపత్రి ఎదుట బైఠాయించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వారిని సముదాయించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించి సమస్య మరింత జటిలం కాకుండా వ్యవహరించారు. కాగా.. ఖానాపూర్‌లో జరిగిన దారుణ హత్యపై రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించారు. వెంటనే ఫోన్ ద్వారా జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడారు. జరిగిన ఘటనపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు డీఎస్పీ గంగారెడ్డి వెల్లడించారు.

● భయం గుప్పిట్లో ఖానాపూర్

పట్టపగలు నడి రోడ్డుపై ఓ యువతిని అతి దారుణంగా నరకడంతో ఖానాపూర్ ప్రాంత ప్రజల్లో భయాందోళనలు రేకెత్తాయి. ఖానాపూర్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలాంటి పరిస్థితి చోటు చేసుకోవడంతో మహిళలు రోడ్డుమీద ఒంటరిగా తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి తలెత్తింది. శ్రీకాంత్ వంటి ఉన్మాదులను ఉపేక్షిస్తే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతాయని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే ఇటువంటి వారికి భయం పుడుతుందని, మరో యువతికి ఇలాంటి నష్టం జరగదని జనం ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

● నిందితుడిని త్వరలోనే అరెస్టు చేస్తాం:

నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి



ఖానాపూర్‌లో జరిగిన యువతి హత్య ఘటన అతి దారుణమైందని, నిందితుడిని త్వరలోనే అరెస్టు చేస్తామని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన ఖానాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. 9 ఏళ్ల క్రితం అలేఖ్య, శ్రీకాంత్‌లు ప్రేమించుకున్నారని చెప్పారు. ఆ తర్వాత శ్రీకాంత్ వ్యవహారశైలి నచ్చక అలేఖ్య అతడితో దూరంగా ఉందన్నారు. అయినప్పటికీ శ్రీకాంత్ ఆమె వెంట పడడం మానలేదన్నారు. ఇటీవల అలేఖ్యకు పెళ్లి సంబంధం కుదరడంతో కక్ష కట్టిన శ్రీకాంత్.. ఆమెను దారుణంగా హత్య చేసినట్లు తెలిసిందన్నారు. పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, త్వరలోనే నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి

- ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణే కారణం
- ఉపాధ్యాయులతో మృతుడి తల్లిదండ్రుల వాగ్వాదం

సారంగాపూర్, ఫిబ్రవరి 8 : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి(బి) ఎక్స్ రోడ్ వద్ద గల మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ విద్యార్థి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. చించోలి(బి) ఎక్స్ రోడ్ వద్ద గల మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన అర్బస్ (15) పదో తరగతి చదువుతున్నాడు. అదే పాఠశాలలో నిర్మల్‌లోని గాజుల్‌పేట్‌కు చెందిన అబ్దుల్ అఫల్ అనే విద్యార్థి విద్యనభ్యసిస్తున్నాడు. ఎప్పటిలాగే గురువారం రాత్రి కూడా విద్యార్థులందరూ భోజనం చేస్తున్నారు. ఈ సమయంలో అర్బస్, అఫల్ కలిసి ఒక్కసారిగా గొడవకు దిగారు. ఘర్షణ పెద్దది కావడంతో.. కోపోద్రిక్తుడైన అఫల్ పక్కనే ఉన్న కర్రతో తోటి విద్యార్థి అర్బస్ తలపై బాదాడు. ఈ ఘటనలో అర్బస్ అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన విషయాన్ని పాఠశాల సిబ్బంది వెంటనే అర్బస్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన చించోలి(బి)లోని మైనార్టీ గురుకుల పాఠశాల వద్దకు చేరుకున్న మృతుడి తల్లిదండ్రులు, కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. ఘటన ఎలా జరిగిందంటూ పాఠశాల ఉపాధ్యాయులతో వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న సారంగాపూర్ ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. మృతుడి తల్లిదండ్రులను సముదాయించారు. కాగా.. విద్యార్థి మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి, త్వరలోనే అన్ని విషయాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు.. ఘటనకు గల కారణాలపై పోలీసులు పాఠశాలలోని విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్నారు. అర్బస్ మృతికి కారణమైన విద్యార్థిని పోలీసులు విచారిస్తున్నారు.

ప్రజాపాలన దరఖాస్తు రసీదు దగ్గర ఉంచుకోండి : ఎస్ఈ

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : గృహజ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో అందజేసిన దరఖాస్తు రసీదు వినియోగదారులు దగ్గర ఉంచుకోవాలని ఎస్ఈ జేఆర్ చౌహాన్ కోరారు. సిబ్బంది ఇంటికి వచ్చినట్లయితే ఇంట్లో అందుబాటులో లేకుంటే విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో ధృవీకరించుకోవాలన్నారు. ఆహార భద్రత, రేషన్ కార్డు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ విడుదల

కుభీర్, ఫిబ్రవరి 8 : ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే బీడీ పరిశ్రమ రక్షణ సార్వత్రిక సమ్మె యొక్క పోస్టర్‌ను గురువారం మండలంలోని సిర్పెల్లి గ్రామంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఎం. హరిత మాట్లాడుతూ కోట్లాది మంది చేతి వృత్తిపరమైన బీడీ పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం కోట్‌ప చట్టం తీసుకొని వచ్చి పొగాకు నిషేధం పేరుతో దివాలా తీసే విధంగా విధానాలు తెస్తుందని అన్నారు. ఇలాంటి మోసపూరితమైన కేంద్ర ప్రభుత్వంపై రైతులు, కార్మికులు సంఘటితమై దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16వ తేదినాడు జరిగే సమ్మెలో అన్ని కార్మిక వర్గాలతో పాటు బీడీ కార్మికులు మమేకమై జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాజ్యాధికారంతోనే అణగారిన వర్గాలకు న్యాయం

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారంతోనే అభివృద్ధి సాధ్యమని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కండెల సుమన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రాజ్యం కోసం కాన్షిరాం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమం చేస్తే ఏ అగ్రకులస్తులు మద్దతు ఇవ్వలేదన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పూలే, అంబేద్కర్ ఆశయాలతో కాన్షిరాం బీసీ, ఎస్టీ, ఎస్సీల రాజ్యం తీసుకొచ్చారన్నారు. తెలంగాణలో భూమి, పరిశ్రమలు, సినిమా తదితర సంపద వంటి సంపదలు ప్రజాస్వామీకరించడానికి అణగారిన కులాలకు రాజ్యాధికారం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రచార కమిటీ జిల్లా సభ్యులు రామగిరి రవీందర్, కే. సుధాకర్, రాజు, మహారాజ్, ఎస్. భూమేష్ శ్రీనివాస్, వినోద్, శాంతన్ పాల్గొన్నారు.

'పెన్షన్ ఇప్పించండి సారూ'

కుభీర్, ఫిబ్రవరి 8 : ఆన్‌లైన్ లేక పోవడం వలన తమకు పెన్షన్ ఆగిపోయిందని పెన్షన్ ఇప్పించండి సారూ అంటూ గురువారం కుభీర్ గ్రామ పెన్షదారులు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 200 మంది మహిళలకు పెన్షన్ అందలేదని, 5 రోజుల పాటు మాత్రమే ఆన్‌లైన్ ఉంటుందని అందులో రెండు రోజులు డబ్బులు లేవని పెన్షన్ ఇవ్వలేదని, మిగత మూడు రోజుల్లో పలువురికి పెన్షన్ రాగా, దాదాపు 200మంది పెన్షన్ అందలేదని వాపోయారు. మా యందు దయతలచి అధికారులు ఆన్‌లైన్ తెరిచి తమకు పెన్షన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూం లక్ష్మీబాయి, వైస్ ఎంపీపీ మోహియోద్దిన్, నాయకులు పుప్పాల పీరాజీ, పెన్షన్‌దారులున్నారు.


నిర్మాణంలో ఉన్న ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జీ పీవో

టీ హబ్ నిర్మాణ పనుల పరిశీలన

ఉట్నూర్, ఫిబ్రవరి8: ఉట్నూర్‌లోని జిల్లా కేంద్ర ఆసుపత్రి వద్ద నిర్మాణంలో ఉన్న తెలంగాణ హబ్ రక్త పరీక్ష కేంద్రాన్ని ఐటీడీఏ ఇన్‌చార్జీ ప్రాజెక్టు అధికారి కుష్బుగుప్తా గురువారం పరిశీలించారు. రూ.95లక్షలతో నిర్మిస్తున్న టీహబ్ భవనంలో ఏజెన్సీ ప్రాంతాల ప్రజల ఆరోగ్య సేవలకు అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రానికి కావాల్సిన ల్యాబ్ పరికరాలతోపాటు యంత్రాలను సమకూర్చి ఏజెన్సీ ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం కావాల్సిన రక్త పరీక్షలను అందుబాటులోకి తెస్తామన్నారు. త్వరలో నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించడానికి ప్రభుత్వం ఆదేశించినందున నిర్మాణ పనులు వేగవంతం చేసినట్లు చెప్పారు. ఏర్పాట్ల విషయమై ఆసుపత్రి రీజినల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్‌తో చర్చించారు.

వేతనాలు ఇవ్వాలని ఆసుపత్రి సిబ్బంది నిరసన



తెలుపుతున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ఉట్నూర్, ఫిబ్రవరి8: మండల కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం వేతనాలు ఇప్పించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న తమకు గత 3నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, శానిటేషన్, సెక్యూరిటీ, పేషేంట్ కేర్‌కూడా వేతనాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా వేతనాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోశాధికారి బొంకంటి సుభాష్ ఆధ్వర్యంలో రీజినల్ మెడికల్ ఆఫీసర్ డా.మహేందర్‌కి వినతిపత్రాన్ని అందించి నిరసన తెలపారు. కార్యక్రమంలో జోష్నా, చాంగునా, మహేశ్, వీణా, సూర్య హార్షద, భానుప్రసాద్, అరుణ్, పర్సురాం, తదితరులున్నారు.

పాఠశాల భవనాన్ని ప్రారంభించిన డీఎంహెచ్‌వో


మాట్లాడుతున్న అభినవ్ సర్దార్

సిరికొండ, ఫిబ్రవరి 8: మండలంలోని కోసేపటేల్ గూడ గ్రామంలో సినీ ఇండస్ట్రీ యువనేత అభినవ్ సర్ధార్ తన సొంత డబ్బులతో నిర్మించిన పాఠశాల భవనాన్ని గురువారం మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాథోడ్ రమేష్, డీఎంహెచ్‌వో నరేందర్‌రాథోడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి కైలాస్, నాయకులు గ్రామస్థులు పెంటన్న, బషీర్, రావుజిపటేల్, యాదవ్‌రావ్, జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయుడు ఆత్మరామ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఆదిలాబాద్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్


ఉట్నూర్‌లో పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలిస్తున్న డీపీవో


పనులను నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు

ఉట్నూర్, ఫిబ్రవరి8: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలందరు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. మోమిన్‌పుర, ఫకీర్‌గుట్ట, బ్యాంకు స్ట్రీట్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజలందరు సైతం ఇళ్ల చుట్టూ ఉన్న ప్రదేశాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఇంట్లో చెత్తను బయట వీధుల్లో పడి వేయడం ద్వారా పరిసరాలు అపరిశుభ్రంగా కనబడతాయని, తమ పంచాయతీ సిబ్బంది తడి చెత్త పొడి చెత్త సేకరణ కోసం వచ్చినప్పుడు ఇంట్లో నిలువ చేసి చెత్తను చెత్తబండి వారికి అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వందే బాధ్యత అనుకోవద్దని సమాజంలోని ప్రజలందరూ బాధ్యతగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో బొమ్మ భిక్షపతి గౌడ్, ఎంపీఓ లింగయ్య, పంచాయతీ విస్తరణ అధికారి శంకర్, ఎల్లమల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులు

బజార్‌హత్నూర్: మండలం పరిధిలోని 30 గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈనెల 7వ తేది నుంచి రాష్ట్రంలో ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించాలని పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో పారిశధ్య పనులను నిర్వహిస్తున్నామని ఎంపీవో అతుల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీ నిరంకుశ ధోరణిని వీడాలి

- బస్టాండ్ ఎదుట దిష్టిబొమ్మ దహనం

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి8: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేరళ ప్రభుత్వంపై తన నిరంకుశ ధోరణిని వీడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంకరాఘవులు డిమాండ్‌చేశారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళలో వరదల సందర్భంగా పెద్దఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందన్నారు. దీన్ని జాతీయ విపత్తుగా పరిగణించకుండా కేంద్రం నిధులు ఇవ్వకుండా వరదల దృష్ట్యా హెలిక్యాప్టర్లను పంపినందుకు రూ.120 కోట్లు ఇవ్వాలని కేంద్రం రాష్ట్రానికి లేఖ రాయడం దారుణమాన్నరు. రాష్ట్రాలకు రావాల్సిన వాటాను 41శాతం తగ్గిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్న కేరళపై నిరంకుశ ధోరణి వీడాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన ఇలాంటి విషయాల్లో దేశంలోనే మొదటి స్థానంలో కేరళ ఉందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, ఐద్వా రాష్ట్రఅధ్యక్షురాలు ఆశలత, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, సీఐటీయూ జిల్లా నాయకులు అగ్గిమల్ల స్వామి, దర్శనాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు


సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

'కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం'

తలమడుగు, ఫిబ్రవరి8: కాంగ్రెస్ పార్టీతోనే మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ గోకగణేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో సీసురుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం గణేష్‌రెడ్డి మాట్లాడుతూ మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు నుంచి సీసీ రోడ్లను మంజూరు చేయించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆడే గజేం దర్ కృతజ్ఞతలు తెలపారు. బరంపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆల యం దగ్గర ఎన్ఆర్ఈజీఎస్ నుంచి 20లక్షల నిధులు మంజూరు కావడంతో సీసీ రోడ్ పనులను జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ప్రారంభించారు. మాజీ జడ్పీటీసీ బి.బాబాన్న, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఎం.కేదరేశ్వర్‌రెడ్డి, కార్యవర్గం బర్కం మల్లేష్, కె. ప్రతాప్, ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చర్లపల్లి, ఝుటి, పూనగడూ, మందగూడ, కపర్దేవి, కోసాయి, దేగామ, పల్సి(బి), దేవపూర్ వివిధ గ్రామాలలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. వారితోపాటు వైస్ ఎంపీపీ మాధవ్, సర్పంచ్ రఘు, జ్ఞానేశ్వర్, దేవ్‌రావు, శ్రీనివాస్, దత్తు, దాదారావు, లస్మన్న, సుభాష్, తిరుపతి, పోశెట్టి, శేఖర్, నర్సింహులు, ఉస్మాన్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు ఆటల్లో రాణించాలి

జైనథ్, ఫిబ్రవరి8: ఆదిలాబాద్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న గుర్తింపులేని క్రీడాకారులు ఎందరో ఉన్నారని, వారందరూ గ్రామీణ క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామరూపేష్‌రెడ్డి అన్నారు. గురువారం బేల మండల కేంద్రంలోని పాతబస్తీ కాలనీలోని క్రికెట్ క్రీడాకారులకు నాయకులతో కలిసి క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో యువ క్రీడాకారులకు గుర్తింపు ఉంటుందన్నారు. ఆ దిశగా యువజన కాంగ్రెస్ పార్టీ తరపున తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. క్రీడా స్ఫూర్తితో గ్రామానికి మండలానికి జిల్లా గుర్తింపు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బేల మండల మాజీ జడ్పీటీసీ రాందాస్‌నాక్లె, కిసాన్‌సెల్ బేల మండల అధ్యక్షుడు గన్‌శ్యామ్, మాజీ సర్పంచ్ రూప్‌రావ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు విఠల్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జి.అవినాశ్, ఉపాధ్యక్షుడు విపిన్‌ఠాక్రె, నాయకులు కె.రాజు, బి.శంకర్, ప్రమోద్, గులాబ్, ఈశ్వర్, జ్ఞానేశ్వర్‌లతోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి ఎంపికపై బీజేపీ నాయకులకు ఫోన్లు

బోథ్, ఫిబ్రవరి8: బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఆ పార్టీ అధిష్టానం పలువురు బీజేపీ నాయకులకు ఫోన్లు చేస్తూ అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. అందులో భాగంగానే పార్టీ అధిష్టానం వివిధ స్థాయిలలో ఉన్న నాయకులకు ఫోన్లు చేస్తూ పలువురు అభ్యర్థుల పేర్లు చూయిస్తూ ఎవరికి టికెట్ ఇస్తే బాగుంటుంది అనే సమాచారాన్ని అడుగుతున్నారు. అంతేగాక ప్రస్తుతం ఉన్న ఎంపీ సోయం బాపూరావు పని తీరును అడిగి తెలుసుకుంటున్నారు. అభిప్రాయ సేకరణలో భాగంగా ఫోన్ల ద్వారా పూర్తి వివరాలు రాబడుతున్నారు. అంతేగాక జిల్లాలో ప్రస్తుతం ఉన్న పార్టీ పరిస్థితిపై అడుగుతున్నారు. పార్టీ కార్యకర్తల పనితీరు ద్వితీయ శ్రేణి నాయకులు చేపడుతున్న కార్యక్రమాలను సైతం అధిష్టానం పలు వివరాలను అడిగి తెలుసుకుంటున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. త్వరలోనే అధిష్టానం ఎంపీ అభ్యర్థుల పేర్లు ప్రకటించనున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలోని నాయకుల పనితీరును అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. పార్టీ కార్యకర్తలు, నాయకుల ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

అక్రమంగా కలప తరలిస్తున్న వ్యక్తికి 14రోజుల రిమాండ్

బోథ్, ఫిబ్రవరి 8: మండలంలోని దన్నూర్ అటవీ ప్రాంతంలో నుంచి ఎడ్ల బండిలో అక్రమంగా కలప రవాణా చేస్తున్న ఆడి శంకర్ అనే వ్యక్తిని పట్టుకొని కోర్టుకు అప్పగించగా 14రోజుల రిమాండ్‌కు తరలించినట్లు బోథ్ రేంజ్ అధికారి ప్రణయ్ గురువారం తెలిపారు. బుధవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహించగా నాగపూర్ గ్రామానికి చెందిన ఈయనతో పాటు ధనూర్ గ్రామానికి చెందిన మరో వ్యక్తి అక్రమ కలప తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. పట్టుబడిన కలప విలువ రూ. 9800 ఉందన్నారు. దాడిలో డీఆర్‌వో ప్రమోద్, ఎఫ్బివో మహేష్, అటవీ సిబ్బంది జాబిర్ రామకృష్ణ ,శంభు శ్రేణులు ఉన్నారని రేంజ్ అధికారి తెలిపారు.

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.6। కనిష్ఠం 17.4
నిర్మల్ జిల్లా వార్తలు
8
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024





కవ్వాల్‌ను దోచేస్తున్నారు

అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను పట్టుకున్న స్థానికులు (ఫైల్)

అక్రమ ఇసుకను తరలించేందుకు నకిలీవే బిల్లు (ఫైల్)

ఇసుక లారీని పట్టుకున్న స్థానికులు (ఫైల్)

- అభయారణ్యంలో అడ్డగోలుగా సహజ వనరుల దోపిడీ
- ఇసుక, టేకు కలపపైనే స్మగ్లర్ల దృష్టి
- అధికారుల తీరుపై అనుమానాలు
- జిల్లాలో కరువైన తనిఖీలు, నిఘా

నిర్మల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పూర్తి నిషేధిత ప్రాంతమైన కవ్వాల్ అభయారణ్యంపై కొంతమంది స్మగ్లర్లు వ్యూహాత్మకంగా విరుచుకుపడుతూ అడవి సంపదను అడ్డగోలుగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు అభయారణ్యంలోని వాగుల్లో గల పుష్కలమైన ఇసుకను ఇష్టారాజ్యంగా తవ్వుకుంటూ తరలించుపోతున్నారు. మొదట్లో సంబంధిత అధికారుల తనిఖీలు, నిఘా విస్తృతంగా జరగడంతో స్మగ్లర్లు కవ్వాల్ అభయారణ్యంలోకి అడుగు పెట్టేందుకు జంకేవారు. కాగా గత కొద్దిరోజుల నుంచి అటవీ అధికారుల నిఘా లోపం, తనిఖీలు శూన్యం కావడంతో స్మగ్లర్లు మళ్లీ తమ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ ఇటు ఇసుకను అటు టేకుకలపను ఇష్టానుసారంగా దోచుకుంటున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అయితే స్థానికుల ఫిర్యాదుల మేరకు సంబంధితశాఖ అధికారులు తూతూమంత్రంగా విచారణలు జరిపి నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేందుకే ఈ చర్యలు దోహదపడుతున్నాయే తప్ప అటవీసంపదను రక్షించడానికి ఉపయోగపడడం లేదంటున్నారు. అయితే అధికారులు కలపను తరలించే లారీలను గాని, ఇసుకను తరలించే లారీలను పట్టుకుంటున్నప్పటికీ ఆ తరువాత రాజకీయ ఒత్తిళ్లు, ఇతర ప్రలోభాలకు తలొగ్గి ఆ లారీలను విడిచి పెడుతున్నారంటున్నారు. కొద్దిరోజుల క్రితం కవ్వాల్ అభయారణ్య పరిధిలో టేకు కలప స్మగ్లింగ్‌కు పరోక్షంగా సహకరించారన్న ఆరోపణలపై ఆరుగురు అటవీశాఖ అధికారులు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఘటన అటవీశాఖలో కలకలం రేపింది. అయితే కొంతమంది కిందిస్థాయి సిబ్బంది అటవీ స్మగ్లర్లతో సంబంధాలు కొనసాగిస్తున్న కారణంగా ఈ చర్యలన్నీ నామమాత్రమవుతున్నాయంటున్నారు. కిందిస్థాయి సిబ్బంది కొంతమంది స్మగ్లర్లకు ఇన్‌ఫార్మర్‌లుగా కూడా వ్యవహరిస్తున్నారంటున్నారు. అధికారుల తనిఖీలు అలాగే వారి పర్యటనలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరుతుం డడం వెనక ఈ కిందిస్థాయి సిబ్బంది పాత్ర ఉందంటున్నారు. రెండు రోజుల క్రితం కడెం మండలంలోని ఓ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను ఖానాపూర్ అటవీశాఖ అధికారులు పట్టుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ రెండు లారీలను పట్టుకున్న అటవీశాఖ అధికారులు వాటిని ఖానాపూర్ డిపోలో భద్రపర్చారని చెబుతున్నారు. అయితే ఈ అధికారులపై కొంతమంది ఒత్తిడి తీసుకువచ్చి ఆ లారీలను విడిపించుకున్నారంటున్నారు. ఈ లారీలను సత్తన్‌పెల్లి వద్ద అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు అంతటా ప్రచారం ఊపందుకుంది. ముఖ్యంగా కడెం, పెంబి, దస్తూరాబాద్, ఖానాపూర్ మండలాల్లోని వాగుల్లో గల ఇసుక ఇటు కొంతమంది అధికారులకు అటు ఇసుకాసురులకు వరంగా మారిందంటున్నారు. గత బీఆర్ఎస్ పార్టీ పాలనలో అధికార పార్టీ నేతలు కొంతమంది కవ్వాల్ అభయారణ్యంలోని సహజ వనరులను అడ్డగోలుగా దోచుకున్నారంటున్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ అక్రమార్కులకు పూర్తిగా అండగా నిలవడంతో వీరి ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోయిందన్న విమర్శలున్నాయి. అయితే ప్రభుత్వం మారినప్పటికీ ఈ అక్రమార్కులు కొంతమంది సంబంధిత శాఖ అధికారులతో ఉన్న సంబంధాలను అడ్డు పెట్టుకుని మళ్లీ ఇసుక, కలపను తరలించడంలో నిమగ్నమయ్యారంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కవ్వాల్ అభయారణ్యంలోని సహజ వనరులను కాపాడేందుకు నిబంధనల ప్రకారం కఠిన చర్య లు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఎప్పటికప్పుడు స్మగ్లర్లకు సమాచారం

ఇదిలా ఉండగా చాలా సంవత్సరాల నుంచి కవ్వాల్ అభయారణ్యంను జల్లెడ పట్టి ఇక్కడి సహజ వనరులను అడ్డగోలుగా దోచుకుంటున్న కొంతమంది స్మగ్లర్లకు సంబంధిత శాఖలోని కింది స్థాయి సిబ్బంది సహకరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారుల కదలికలను, వారి పర్యటనలకు సంబంధించిన సమాచారాన్ని అలాగే కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలన్నింటిని ఎప్పటికప్పుడు కొంతమంది సిబ్బంది స్మగ్లర్లకు చేరవేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గతంలో మాదిరిగా ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకోకపోతుండడంతో ఈ స్మగ్లర్లకు అటు అటవీశాఖ కిందిస్థాయి సిబ్బందికి ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందంటున్నారు. అడుగడుగునా రాజకీయ ఒత్తిళ్లు, భారీ ఎత్తున ప్రలోభాలు అధికారులకు ఆటంకమవుతున్నాయంటున్నారు. ఇప్పటికే కవ్వాల్ అభయారణ్యంలోని టేకు చెట్లన్నీ కరిగిపోయాయి. అలాగే ఇక్కడి వాగులు, వంకల్లోని ఇసుక నిల్వలన్నీ మాయమయ్యాయి. దీంతో వాగుల్లో భారీ గోతులు ఏర్పడ్డాయి.

రాజకీయ అండతోనే..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక, కలప అక్రమ దందా కోట్ల రూపాయల్లో సాగిందంటున్నారు. కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల ప్రమేయం కూడా ఈ అక్రమ దందాలో ఉందన్న ఆరోపణలున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేల అండదండలతో ఈ అక్ర మార్కులు ఇష్టారాజ్యంగా ఇసుక దందాను సాగించి కోట్ల రూపాయలు కూడబెట్టారంటున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఈ అక్రమ దందాలో కొంతమంది అధికారులు మరికొంత మంది ప్రజా ప్రతినిధులు కూడా భాగస్వాములుగా వ్యవహరించారంటున్నారు. ఉన్నతాధికారులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు చేస్తే అప్పటి బీఆర్ఎస్ నేతలు ఈ అధికారులకు బదిలీ బహుమానంగా ఇచ్చేవారంటున్నారు. మొత్తానికి కవ్వాల్ అభయారణ్యంలోని సహజ వనరులను స్మగ్లర్లు ఇప్పటికి స్వాహా చేస్తుండడంపై కఠినచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



భైంసా కాలనీల్లో మల్లన్న పల్లకి

గ్రామ గ్రామాన మల్లన్న పల్లకికి ఘనస్వాగతం

భైంసా, ఫిబ్రవరి 8 : డివిజన్ పరిధిలోని గ్రామగ్రామాన మల్లన్నస్వామి భక్తులు ఎడ్‌బిడ్ మల్లన్న స్వామి పల్లకికి ఘనస్వాగతం పలుకుతున్నారు. గురువారం . ముథోల్ మండలం మీదుగా భైంసా మండలంలోని దేగాం గ్రామానికి చేరుకున్న పల్లకికి గ్రామ సరిహద్దు ప్రాంతంలో పలువురు తమ కుటుంబీకులతో వెళ్లి స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి నిర్వాహక బృందం గ్రామంలోని అన్నీ కాలనీల్లో పర్యటించింది. పలువురు భక్తులు మల్లన్న స్వామి జాతర నిర్వహణకు గాను బియ్యంతో పాటు ఇతర సరుకులు,కానుకలు అందించి తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రతియేటా మల్లన్న జాతర సందర్భంగా డివిజన్ పరిధిలో పక్షం రోజుల పాటు మల్లన్న పల్లకి పర్యటించడం అనవాయితీగా కొనసాగుతోంది.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 8 : పట్టణ శివారులోని గండిరామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో నిర్మల్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన సాయి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ పూజారులు భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్న హారతి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నర్సాపూర్(జి)లో ఆక్రమణల తొలగింపు



మండల కేంద్రంలో డ్రైనేజీలపై ఆక్రమణలను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలో అంతర్గత రోడ్ల పై అక్రమ కట్టడాలను గురువారం యంపీవో శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి వీణారెడ్డి, పోలీసుల బందోబస్తు మధ్య జేసీబీతో ఆక్రమణలను తొలగించారు. ఈ సంధర్బంగా యంపీవో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బుధవారం గ్రామ సభలో డ్రైనేజీ లపై నిర్మించిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని తీర్మానాలు చేశారని అన్నారు. ప్రజలు స్వచ్చందంగా ఆక్రమణలను తొలగిస్తే ఆస్తినష్టం తగ్గుతుందన్నారు. ప్రజలు ప్రత్యేకాధిరులు చేపడుతున్న పనులకు ఆటంకం కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యంపీవో శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి వీణారెడ్డి, ఎఎస్సై మాన్‌సింగ్, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ముందుగా అధికారులు సమాచారం ఇవ్వకపోవడంతో కళ్ళ ముందే షాపింగ్ కాంప్లెక్స్ ముందర డ్రైనేజీ పై నిర్మణించిన కట్టడాలను జేసీబీతో కూల్చివేయడం బాధగా ఉందని ఇంటి యజమానిరవి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీలపై నిర్మించిన అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చివేయాలన్నారు.. ఇటీవలే షాపింగ్‌కాంప్లెక్స్ ముందర నిర్మించిన కట్టడానికి ఉదయం పూటనే నీటితో క్యూరింగ్ చేశానని, మధ్యాహ్నం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

టోల్‌ప్లాజా వద్ద రోడ్డుభద్రతపై అవగాహన



మాటేగాం టోల్‌ప్లాజా వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న సీఐ నైలు

భైంసా రూరల్, ఫిబ్రవరి 8 : మండలంలోని మాటేగాం టోల్‌ప్లాజా వద్ద గురువారం రోడ్డు భద్రత నియమాలపై సీఐ నైలు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ ఉంచుకోవాలని అదేవిధంగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. మద్యం సేవించి టు వీలర్ డ్రైవింగ్ చేయవద్దని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నైలు, ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

.. నియమాలను పాటించాలి



కల్లూర్ గ్రామంలో వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

కుంటాల, ఫిబ్రవరి, 8 : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ నైలు అన్నారు. గురువారం కుంటాల మండలం కల్లూర్ గ్రామంలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టు తప్పకుండా వాడాలన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని రకాల పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హన్మండ్లు, సిబ్బంది ఉన్నారు.

దస్తూరాబాద్ : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని స్థానిక ఎస్సై ప్రభాకర్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలో పోలీసులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు ఆటోలలో నిర్దేశిత సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలని ఎస్సై సూచించారు.

కొనసాగుతున్న గావ్ చలో అభియాన్ కార్యక్రమం



పెంచికల్‌పాడ్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కుంటాల, ఫిబ్రవరి, 8 : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న గావ్ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం పెంచికల్‌పాడ్ గ్రామంలో కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జిల్లా కోశాధికారి చౌదరి లక్ష్మణ్, మండల జనరల్ సెక్రటరీ వెంటకన్న జిల్లా యువజన కేంద్ర కోకన్వీనర్ సూర్యవంశి సాయినాథ్‌తో పాటు నాయకులు శ్యాంరావు, రజని గ్రామస్థులు పాల్గొన్నారు.

పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయాలి

అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్



మాట్లాడుతున్న భారతి లక్పతి నాయక్



హాజరైన ఎన్నికల అధికారులు

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం నిర్మల్ జిల్లాలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని ఎలక్ట్రోరర్ అబ్జర్వర్ భారతి లక్పతినాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటోరోల్స్ 2024పై సమావేశం నిర్వహించి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చనిపోయిన ఓటర్ల వివరాలు ఖచ్చితమైన ధ్రువపత్రాలు పరశీలించిన తరువాతే తొలగించాలన్నారు. బదిలీ అయిన ఓటర్ల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలు పాటించాలని, అలసత్వానికి తావివ్వద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోల పనితీరు పరిశీలించాలన్నారు. ఒకే ఇంట్లో ఉండే ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. బీఎల్‌వోలు సమన్వయంతో పని చేయాలని, పారదర్శక ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. ఒకేచోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలుంటే ప్రవేశం, నిష్క్రమణ వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఓటరు స్లిప్పులు ఆలస్యం చేయరాదన్నారు. ఓటరు స్లిప్ రానివారు ఆన్‌లైన్‌లో పొందాలన్నారు. నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, మంచిర్యాల అదనపు కలెక్టర్ బి. రాహుల్, అధికారులు పాల్గొన్నారు.

పది విద్యార్థులు వందశాతం హాజరుకావాలి

జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి



సంసిద్ధత పరీక్షలను పరిశీలిస్తున్న డీఈవో

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : పరీక్షల సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా పదోతరగతి విద్యార్థులు వందశాతం పాఠశాలలకు హాజరుకావాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ముజ్గి, సిద్ధిలకుంట, పాక్‌పట్ల ఉన్నత పాఠశాలలను సందర్శించి గణితపరీక్ష నిర్వహణను పరిశీలించారు. పలు సూచనలు చేస్తూ విద్యార్థులు పరీక్ష ముగిసేవరకు టీవీలు, మొబైల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. 45 రోజుల సంసిద్ధతలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షలు రాస్తే వందశాతం ఫలితాలు సాధించవచ్చునన్నారు. కఠిన అంశాలపై దృష్టి పెట్టి అభ్యసన చేయాలని ఉపాధ్యాయులు చెప్పే విషయాలు శ్రద్ధగా వినాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికర పోషకాహారాన్ని అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సుధీర్, హరీష్‌రెడ్డి, వెంకన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం



చెక్కు అందిస్తున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : జిల్లా సాయుధ దళ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ సలీం కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. గురువారం మృతుడి కుటుంబానికి పోలీసు భద్రత పథకం ద్వారా అందించాల్సిన రూ.8 లక్షల చెక్కు అతని సతీమణి నసీం భానుకు అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ 21 అక్టోబరు 2023న మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మరణించిన సలీం కుటుంబ పరిస్థితిపై ఆరాతీస్తూ శాఖాపరంగా రావలసిన బెనిఫిట్స్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారుల సంఘ ప్రతినిధి విరాసత్ అలీ, ఏవో యూనుస్, సూపరింటెండెంట్ నర్సమ్మ, ఆర్ఐలు శైలేందర్, రాంనిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న ఎరువుల మందును అడ్డుకోండి

కుభీర్, ఫిబ్రవరి 8 : మండలంలోని సొనారి గ్రామంలో గల డీసీఎంఎస్ ఎరువుల మందుల డీలర్ ఎరువుల మందులను పక్కదారి పట్టిస్తున్నారని, దీన్ని అడ్డుకోవాలని గ్రామానికి చెందిన రైతు నాగనాథ్ గురువారం ఏఈవోకు వినతి పత్రం అందజేశారు. సదరు డీలర్‌ను ఎరువుల మందు కోసం అడిగితే లేవని చెప్పి పక్క గ్రామాలకు తరలిస్తున్నారని, ఈ విషయమై ఏవో, ఏడీ కూడా తెలియజేయగా, గ్రామానికి వచ్చి వారు నోటీస్ ఇవ్వడంతో పది రోజుల పాటు నిలిపి వేసి మళ్లీ యథావిధిగా కొనసాగిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని ఎరువుల మందు పక్కదారి పట్టడాన్ని అడ్డుకొని తమకు సహకరించాలని ఆయన కోరారు.

సంక్షిప్త సమాచారం

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



మారుతి మృతదేహం

సారంగాపూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని ఇప్పచెలిమే గ్రామానికి చెందిన మాడవి మారుతి (35) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాడవి మారుతి గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బా ధపడుతూ మనస్థాపం చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుం బ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అత్యాచార యత్నం కేసులో

నేరస్తుడికి మూడేళ్ల జైలు

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచార యత్నం చేశాడన్న ఆరోపణపై నిందితుడు షైక్ బషీర్‌కు మూడేళ్ల జైలుశిక్షతో పాటు రూ. 500ల జైలుశిక్ష విధిస్తూ జిల్లా ప్రత్యేకపోక్సో కోర్టు న్యాయాధికారి ఏ. కర్ణకుమార్ గురువారం తీర్పునిచ్చారు. ఈ విషయాన్ని కోర్టు సమన్వయ అధికారి, ఎస్సై సక్రియా నాయక్ ఒక ప్రకటనలో వెల్లడించారు. భైంసా పట్టణంలో 9 జూలై 2019లో బాలికను సమీప నిర్మానుష్య గృహంలోకి తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరిపి అప్పటి ఎస్సై విష్ణు ప్రకాష్ నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారని పేర్కొన్నారు. స్పెషల్ పీపీ వై విశ్వాస్‌రెడ్డి 13 మంది సాక్షులను ప్రవేశపెట్టి విచారించగా నేరం రుజువైందని వివరించారు.

రేపు ఉచిత వైద్య పరీక్షా శిబిరం

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : రాష్ట్రీయ స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్‌లోని మాతా శిశు ఆసుపత్రిలో శరీర పునర్నిర్మాణ శస్త్రచికిత్సల కోసం ఈ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పుట్టుకతోనే అంగవైకల్యాలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వల్ల అంగవైకల్యం కలిగిన వారికి ఉచిత పరీక్షలు జరుపుతారన్నారు. 18 ఏళ్లలోపు వారు ఈ అవకాశం ఉపయోగించుకోవాలన్నారు.

ఇంటర్ ప్రవేశాల గడువు 15 వరకు పెంపు

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 8 : మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు ఈ నెల 15 వరకు పెంచిందని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి ఆర్. మోహన్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 సంవత్సరానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు.

డీడీఎన్ అర్చక అధ్యక్షుడికి సన్మానం

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 8 : ధూప దీప నైవేద్య అర్చక జిల్లా అధ్యక్షుడిగా ఏగ్రీవంగా ఎన్నికైన దేగామ యోగేష్‌శర్మను న్యూలోలం శ్రీఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, నాయక్‌పోడ్ సేవా సంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు.